05-09-2020 ఉదయము మురళి ఓంశాంతి బాప్‌దాదా మధువనము

# " మధురమైన పిల్లలారా - ఈ అనంతమైన నాటకంలో ఆత్మలైన మీకు ఎవరి పాత్ర వారికి లభించింది. ఇప్పుడు మీరు ఈ శరీరమనే వస్త్రాన్ని వదిలి ఇంటికి వెళ్ళి, మళ్ళీ నూతన రాజ్యములోకి రావాలి "

**ప్రశ్న:-** తండ్రి ఏ కార్యమైనా ప్రేరణతో చెయ్యరు, వారు అవతరిస్తారు. ఇది దేని వలన ఋజువు అవుతుంది ?

**జవాబు:-** తండ్రిని చేసి చేయించేవారని అంటారు. ప్రేరణ అనగా ఆలోచన(విచారం). ప్రేరణ ద్వారా ఏ నూతన ప్రపంచమూ స్థాపన జరగదు. తండ్రి పిల్లల ద్వారా స్థాపన చేయిస్తారు. కర్మేంద్రియాలు లేకుండా ఏ పనీ చేయించలేరు. కనుక వారు శరీరాన్ని ఆధారంగా తీసుకోవలసి వస్తుంది.

**ఓంశాంతి.** ఆత్మిక పిల్లలు ఆత్మిక తండ్రి ఎదుట కూర్చొని ఉన్నారు. అనగా ఆత్మలు వారి తండ్రి ఎదుట కూర్చొని ఉన్నారు. ఆత్మ తప్పకుండా శరీరముతోనే కూర్చుంటుంది. తండ్రి కూడా శరీరము తీసుకున్నప్పుడే సన్ముఖములో ఉంటారు. దీనినే ఆత్మలు, పరమాత్మ వేరుగా ఉండినారు...... అని అంటారు. అత్యంత ఉన్నతులైన తండ్రికి ఈశ్వరుడు, ప్రభువు, పరమాత్మ అని భిన్న-భిన్న పేర్లనిచ్చారు. లౌకిక తండ్రిని ఎప్పుడూ పరమపిత అని అనరు. కేవలం పరమపిత అని వ్రాసినా పర్వాలేదు. పరమపిత అనగా వారొక్కరే సర్వుల తండ్రి. మనము పరమపిత జతలో కూర్చొని ఉన్నామని పిల్లలకు తెలుసు. పరమపిత పరమాత్మ మరియు ఆత్మలమైన మనము శాంతిధామ నివాసులము. ఆత్మలైన మనము పాత్రను అభినయించేందుకు ఇక్కడకు వస్తాము. సత్యయుగము నుండి కలియుగ అంతము వరకు పాత్రను అభినయించాము. ఇది నూతన రచన. పిల్లలైన మీరు ఇలా పాత్ర చేశారని రచయిత అయిన తండ్రి చెప్తున్నారు. మనము 84 జన్మల చక్రములో తిరిగామని ఇంతకు ముందు మనకు తెలియదు. ఇప్పుడు 84 జన్మల చక్రములో తిరిగిన పిల్లలైన మీతో మాత్రమే తండ్రి మాట్లాడ్తారు. అందరూ 84 జన్మలు తీసుకోరు. 84 జన్మల చక్రము ఎలా తిరుగుతుందో అందరికీ అర్థం చేయించాలి. లక్షల సంవత్సరాల మాటే లేదు. మనము ప్రతి 5 వేల సంవత్సరాల తర్వాత పాత్రను అభినయించేందుకు వస్తామని పిల్లలైన మీకు తెలుసు. మనము పాత్రధారులము. అత్యంత ఉన్నతమైన భగవంతునికి కూడా విచిత్రమైన పాత్ర ఉంది. బ్రహ్మ, విష్ణువుల పాత్రను విచిత్రమైన పాత్ర అని అనరు. ఇరువురూ 84 జన్మల చక్రములో తిరుగుతారు. ఇకపోతే శంకరుని పాత్ర ఈ ప్రపంచములో లేనే లేదు. త్రిమూర్తి చిత్రములో స్థాపన, వినాశనం, పాలనను చూపిస్తారు. చిత్రాలను చూపించి అర్థము చేయించాలి. సంగమ యుగంలో పాత ప్రపంచము వినాశనమయ్యే తీరాలి. ప్రేరణ అను పదము కూడా తప్పే. ఈ రోజు బయటకు పోవాలనిపించడం లేదని అంటారు. మాకు ప్రేరణ కలగడం లేదని అంటారు. ప్రేరణ అనగా ఆలోచన. ప్రేరణకు వేరే అర్థమేదీ లేదు. పరమాత్మ ప్రేరణతో ఏ పనీ చెయ్యరు. ప్రేరణతో జ్ఞానము కూడా లభించదు. ఈ కర్మేంద్రియాల ద్వారా పాత్రను అభినయించేందుకు తండ్రి వస్తారు. వారు చేసి చేయించేవారు(కరన్ కరావన్‌హార్) కదా. పిల్లలతో చేయిస్తారు. శరీరము లేకుండా చేయలేరు. ఈ విషయాలు ఇతరులెవ్వరికీ తెలియదు. తండ్రి అయిన ఈశ్వరుని గురించే తెలియదు. ఋషులు-మునులు - మాకు ఈశ్వరుడంటే ఎవరో తెలియదని చెప్పేవారు. ఆత్మను గురించి గాని,

పరమాత్మను గురించి గాని ఎవ్వరికీ తెలియదు. వారెవ్వరిలోనూ జ్ఞానము కూడా లేదు. తండ్రి ముఖ్యమైన సృష్టికర్త, డైరక్టరు. వారు ఆదేశాన్ని కూడా ఇస్తారు, శ్రీమతమునిస్తారు. మనుష్యుల బుద్ధిలో తండ్రి 'సర్వవ్యాపి' అనే జ్ఞానముంది. బాబా మనకు తండ్రి అని మీకు తెలుసు. వారు సర్వవ్యాపి అని అనేస్తారు కనుక వారిని తండ్రిగా భావించలేరు. ఈ కుటుంబం అనంతమైన తండ్రిదని మీకు తెలుసు. సర్వవ్యాపి అన్నందున పరివార సుగంధము రాదు. వారిని నిరాకార శివబాబా అని అంటారు. నిరాకార ఆత్మల బాబా. శరీరమున్నపుడే ఆత్మ 'బాబా' అని అంటుంది. శరీరము లేకుంటే ఆత్మ మాట్లాడలేదు. భక్తిమార్గములో వారిని పిలుస్తూ వచ్చారు. ఆ బాబా దుఃఖహర్త-సుఖకర్త అని భావిస్తారు. సుఖము సుఖధామంలో లభిస్తుంది. శాంతిధామంలో శాంతి లభిస్తుంది. ఇక్కడ దుఃఖమే దుఃఖముంది. ఈ జ్ఞానము మీకు సంగమ యుగంలో లభిస్తుంది. పాత, కొత్తల మధ్య సంగమముంటుంది. నూతన ప్రపంచ స్థాపన, పాత ప్రపంచ వినాశనము జరగవలసి ఉన్నప్పుడే తండ్రి వస్తారు. మొదట సదా 'నూతన ప్రపంచ స్థాపన' అని చెప్పాలి. మొదట పాత ప్రపంచము వినాశనమని చెప్పడం తప్పు. ఇప్పుడు మీకు ఈ అనంతమైన నాటకాన్ని గురించిన జ్ఞానము లభిస్తుంది. ఆ నాటకములోకి పాత్రధారులు వచ్చినప్పుడు, ఇంటి నుండి సాధారణ దుస్తులు ధరించి వస్తారు, తర్వాత నాటకంలో ప్రవేశించినప్పుడు దుస్తులు మార్చుకుంటారు. మళ్ళీ నాటకము పూర్తి అయిన వెంటనే ఆ దుస్తులు తీసేసి ఇంటికి వెళ్ళిపోతారు. ఇక్కడకు ఆత్మలైన మీరు ఇంటి నుండి అశరీరులుగా వస్తారు. ఇచ్చటకు వచ్చిన తర్వాత ఈ శరీరమనే దుస్తులు ధరిస్తారు. ప్రతి ఒక్కరికి ఎవరి పాత్ర వారికి లభించి ఉంది. ఇది అనంతమైన నాటకము. ఇప్పుడు ఈ అనంతమైన ప్రపంచమంతా పాతదైపోయింది. మళ్ళీ ఇది కొత్తదిగా అవుతుంది. అది చాలా చిన్నది. అక్కడ ఒకే ధర్మముంటుంది. పిల్లలైన మీరు ఈ పాత ప్రపంచము నుండి వెళ్ళిపోయి మళ్ళీ హద్దులోని నూతన ప్రపంచములోకి రావాలి. ఎందుకంటే అక్కడ ఒకే ధర్మముంటుంది. అనేక ధర్మాలు, అనేకమంది మనుష్యులున్నందున అనంతమైపోతుంది. అక్కడ ఒకే ధర్మము, కొద్దిమంది మనుష్యులు మాత్రమే ఉంటారు. ఒకే ధర్మమును స్థాపించేందుకు బాబా రావలసి వస్తుంది. పిల్లలైన మీకు ఈ అనంతమైన నాటక రహస్యము తెలుసు. ఈ చక్రమెలా తిరుగుతుందో మీకు తెలుసు. ఈ సమయంలో ఏదైతే ప్రాక్టికల్‌గా జరుగుతూ ఉందో, దానిని భక్తిమార్గంలో పండుగలుగా జరుపుకుంటారు. నంబరువారుగా పండుగలు ఏవేవి ఉన్నాయో, అవి కూడా పిల్లలైన మీకు తెలుసు. అత్యంత ఉన్నతమైన పండుగ శివబాబా జయంతి, వారు ఎప్పుడు వస్తారో అప్పుడు మిగిలిన పండుగలన్నీ తయారయ్యాయి. శివబాబా వచ్చి మొట్టమొదట గీతను వినిపిస్తారు. అనగా ఆది-మధ్య-అంతముల జ్ఞానము వినిపిస్తారు. యోగము కూడా నేర్పిస్తారు. దానితో పాటు మిమ్ములను చదివిస్తారు కూడా. కనుక మొట్టమొదట తండ్రి వచ్చారు కనుక శివజయంతి పండుగ తర్వాత గీతా జయంతి అని అంటారు. ఆత్మలకు జ్ఞానము వినిపిస్తారు అనగా అది గీతా జయంతి. పిల్లలైన మీరు ఆలోచించి పండుగలను నంబరువారుగా వ్రాయండి. ఈ విషయాలను మన ధర్మము వారు మాత్రమే అర్థము చేసుకుంటారు. ప్రతి ఒక్కరికీ ఎవరి ధర్మము వారికి ప్రియమనిపిస్తుంది. ఇతర ధర్మాల వారి విషయమే ఉండదు. భలే ఎవరికైనా ఇతర ధర్మము ప్రియంగా ఉండినా అందులోకి రాలేరు. స్వర్గములోకి ఇతర ధర్మముల వారెవ్వరూ రాలేరు. వృక్ష చిత్రములో చాలా స్పష్టంగా ఉంది. ఏ ఏ ధర్మాలు, ఏ ఏ సమయంలో వస్తాయో మళ్ళీ అదే సమయంలో

వస్తాయి. మొదట తండ్రి వస్తారు. వారు వచ్చి రాజయోగము నేర్పిస్తారు. అందుకే మొదట శివజయంతి, అదే గీతా జయంతి తర్వాత నారాయణ జయంతి. అది సత్యయుగంలో జరుగుతుంది. ఇది కూడా నంబరువారుగా వ్రాయాలి. ఇవన్నీ జ్ఞానానికి సంబంధించిన విషయాలు. శివజయంతి ఎప్పుడు జరిగిందో కూడా తెలియదు. వారు వినిపించిన జ్ఞానాన్ని గీత అని అంటారు. మళ్లీ వినాశనం కూడా జరుగుతుంది. జగదంబ మొదలైన వారి జయంతికి శెలవు కూడా లేదు. మనుష్యులకు వీరి తిథి-తారీఖులు మొదలైనవేవీ తెలియదు. లక్ష్మి-నారాయణుల రాజ్యము, సీతా-రాముల రాజ్యము గురించి కూడా తెలియదు. 2500 సంవత్సరాల నుండి వచ్చిన వారిని గురించి మాత్రమే తెలుసు. కాని అంతకుముందు గల ఆదిసనాతన దేవీ దేవతలను గురించి ఏమీ తెలియదు. 5000 సంవత్సరాలకు మించి కల్పముండేందుకు సాధ్యము లేదు. అర్ధకల్పము నుండి జనాభా చాలా పెరిగిపోయింది. మిగిలిన అర్ధములో వీరి రాజ్యముండేది. మరి 5 వేల సంవత్సరాల కంటే ఎక్కువ ఆయువు గల కల్పము ఎలా ఉంటుంది? 84 లక్షల జన్మలు కూడా ఉండేందుకు వీలు లేదు. వారు కలియుగానికే లక్షల సంవత్సరాలని భావిస్తారు. మనుష్యులను అంధకారంలో వేసేశారు. డ్రామా అంతాకలిసి 5000 సంవత్సరాలెక్కడ? కేవలం కలియుగమే ఇంకా 40 వేల సంవత్సరాలుంది అనడం ఎక్కడ? యుద్ధము మొదలైనప్పుడు భగవంతుడు రావాలని అనుకుంటారు కాని వారు సంగమ యుగములో రావాలి. మహాభారత యుద్ధము సంగమ యుగములోనే జరుగుతుంది. నేను కూడా కల్ప - కల్పము సంగమ యుగములోనే వస్తానని తండ్రి చెప్తున్నారు. నూతన ప్రపంచము స్థాపన చేసేందుకు, పాత ప్రపంచము వినాశనం చేయించేందుకు తండ్రి వస్తారు. నూతన ప్రపంచము స్థాపన అవుతే పాత ప్రపంచము తప్పకుండా నాశనమౌతుంది. అందుకే ఈ యుద్ధము జరుగుతుంది. ఇందులో శంకరుని ప్రేరణ మొదలైనవేవీ లేవు. పాత ప్రపంచము సమాప్తమైపోతుందని అర్థము. భూకంపంలో ఇండ్లు మొదలైనవన్నీ సమాప్తమైపోతాయి. ఎందుకంటే నూతన ప్రపంచము స్థాపనవ్వాలి. ఒకప్పుడు తప్పకుండా నూతన ప్రపంచముండేది. ఢిల్లి ఫరిస్తాన్(స్వర్గము)గా యమునా నది తీరములో ఉండేది. లక్ష్మీ నారాయణుల రాజ్యముండేది. వారి చిత్రాలు కూడా ఉన్నాయి. లక్ష్మీనారాయణులను స్వర్గ వాసులనే అంటారు. వారి స్వయంవరమెలా జరుగుతుందో పిల్లలైన మీరు సాక్షాత్కారంలో కూడా చూశారు. ఈ పాయింట్లన్నీ బాబా రివైజ్ చేయిస్తారు. మంచి పాయింట్లు గుర్తు రాకుంటే బాబాను స్మృతి చేయండి. తండ్రిని మర్చిపోతే టీచరును స్మృతి చేయండి. టీచరు నేర్పించేది కూడా తప్పకుండా గుర్తొస్తుంది కదా. టీచరు కూడా గుర్తుంటారు. జ్ఞానము కూడా గుర్తుంటుంది. ఉద్దేశ్యము కూడా బుద్ధిలో ఉంది. గుర్తుంచుకునే తీరాలి. ఎందుకంటే మీది విద్యార్థి జీవితము కదా, మనలను చదివించేవారు మనకు తండ్రి కూడా అయ్యారని మీకు తెలుసు. లౌకిక తండ్రి అదృశ్యమైపోరు కదా. లౌకిక తండ్రి, పారలౌకిక తండ్రి తర్వాత ఈ అలౌకిక తండ్రి. ఇతడిని ఎవ్వరూ స్మృతి చెయ్యరు, లౌకిక తండ్రి నుండి అయితే వారసత్వం లభిస్తుంది. చివరివరకు గుర్తుంటుంది. శరీరము వదిలితే మరో తండ్రి లభిస్తాడు. జన్మ-జన్మకు లౌకిక తండ్రి లభిస్తాడు. పారలౌకిక తండ్రిని కూడా సుఖంలో గాని, దుఃఖంలోగాని స్మృతి చేస్తారు. పుత్రుడు జన్మిస్తే ఈశ్వరుడు అనుగ్రహించాడని చెప్తారు. ప్రజాపిత బ్రహ్మను స్మృతి చేయరు. వీరి ద్వారా ఏమీ లభించదు. ఇతడిని అలౌకిక తండ్రి అని అంటారు.

మనము బ్రహ్మ ద్వారా శివబాబా నుండి వారసత్వం తీసుకుంటున్నామని మీకు తెలుసు.

మనమెలా చదువుకుంటున్నామో అలా ఈ రథము కూడా నిమిత్తముగా ఉంది. అనేక జన్మల అంత్యములో వీరి శరీరమే రథంగా అయింది. దీనికి పేరు పెట్టాలి కదా. ఇది అనంతమైన సన్యాసము. ఈ రథము స్థిరంగా ఉంటుంది. మిగిలినవారు స్థిరంగా ఉండరు. నడుస్తూ-నడుస్తూ పారిపోతారు. డ్రామానుసారము ఈ రథము నిర్ణయమైపోయింది. ఈ రథమును భాగ్యశాలి రథమని అంటారు. మీ రథాలను భాగ్యశాలి రథాలని అనరు. భాగ్యశాలి రథము ఇతనిదొక్కరిదే. అందులో ప్రవేశించి తండ్రి జ్ఞానమునిస్తారు. స్థాపనా కార్యము చేయిస్తారు. మీరు భాగ్యశాలి రథాలు కారు. మీ ఆత్మలు మీ రథాలలో కూర్చొని చదువుకుంటాయి. ఆత్మ పవిత్రమైపోతుంది. అందువలన ఈ శరీరానిదే బలిహారము, ఎందుకంటే ఈ శరీరములో కూర్చొని చదివిస్తున్నారు. ఈ అంతిమ జన్మ చాలా విలువైనది. తర్వాత శరీరము మారిపోయి మనము దేవతలుగా అవుతాము. ఈ పాత శరీరము ద్వారానే మీరు శిక్షణ పొందుతారు. శివబాబావారిగా అవుతారు. ఇంతకుముందు మన జీవితం పైసాకు కూడా కొరగాకుండా ఉండేదని మీకు తెలుసు. ఇప్పుడు విలువైనదిగా అవుతూ ఉంది. ఎంత బాగా చదువుకుంటారో అంత ఉన్నతపదవి పొందుతారు. ముఖ్యమైనది స్మృతియాత్ర అని తండ్రి అర్థం చేయించారు. దీనినే భారతదేశ ప్రాచీన యోగమని అంటారు. దీని ద్వారా మీరు పతితుల నుండి పావనంగా అవుతారు. స్వర్గవాసులుగా ఏమో అందరూ అవుతారు. తర్వాత పదవి చదువు పై ఆధారపడి ఉంటుంది. మీరు అనంతమైన స్కూలులో కూర్చొని ఉన్నారు. మీరే మళ్లీ దేవతలుగా అవుతారు. ఉన్నత పదవిని ఎవరు పొందుతారో మీరు అర్థము చేసుకోగలరు. వారికి ఏ అర్హతలుండాలో మీరు అర్థము చేసుకోగలరు. ఇంతకు ముందు మనకు కూడా అర్హతలు లేవు. ఆసురీ మతమును అనుసరించేవారము. ఇప్పుడు మనకు ఈశ్వరీయ మతము లభిస్తుంది. ఆసురీ మతము ద్వారా మనము క్రిందికి దిగుతూ వచ్చాము. ఈశ్వరీయ మతము ద్వారా ఉన్నతమయ్యే కళలోకి వెళతారు. ఈశ్వరీయ మతమునిచ్చేవారు ఒక్కరు మాత్రమే. ఆసురీ మతమునిచ్చేవారు అనేకమంది ఉన్నారు. తల్లి-తండ్రి, సోదరీ-సోదరుడు, టీచరు, గురువు మొదలైన అనేకమంది మతాలు లభిస్తాయి. ఇప్పుడు మీకు 21 జన్మలకు పనికివచ్చే ఒకే మతము లభిస్తుంది. అటువంటి శ్రీమతమును అనుసరించాలి కదా. ఎంత బాగా అనుసరిస్తే అంత శ్రేష్ఠ పదవి పొందుతారు. తక్కువగా అనుసరిస్తే తక్కువ పదవి. శ్రీమతము భగవంతునిది. అత్యంత ఉన్నతులు భగవంతుడొక్కరే. వారు శ్రీకృష్ణుని అత్యంత శ్రేష్ఠంగా తయారు చేశారు. తర్వాత మళ్లీ రావణుడు నీచాతి నీచంగా తయారు చేశారు. తండ్రి పవిత్రముగా చేస్తారు. రావణుడు నల్లగా(అపవిత్రంగా) చేస్తాడు, తండ్రి వారసత్వమునిస్తారు. వారు నిర్వికారులు, దేవతల మహిమను సర్వగుణసంపన్నులు... అని పాడ్తారు. సన్యాసులను సంపూర్ణ నిర్వికారులని అనరు. సత్యయుగంలో ఆత్మ, శరీరము రెండూ పవిత్రంగా ఉంటాయి. దేవతల గురించి అందరికీ తెలుసు. వారు సంపూర్ణ నిర్వికారులైనందున సంపూర్ణ విశ్వానికి యజమానులుగా అవుతారు. ఇప్పుడే కాదు, తర్వాత మీరే అవుతారు. తండ్రి కూడా సంగమ యుగములోనే వస్తారు. బ్రహ్మా ద్వారా బ్రాహ్మణులుగా అవుతారు. మీరందరూ బ్రహ్మా సంతానులే. వారు గ్రేట్-గ్రేట్ గ్రాండ్‌ఫాదర్ ప్రజాపిత బ్రహ్మా పేరు వినలేదా? అని అడగండి. పరమపిత పరమాత్మ బ్రహ్మా ద్వారానే సృష్టి రచిస్తారు కదా. ఇది బ్రాహ్మణ కులము. మీరంతా బ్రహ్మాముఖవంశావళి సోదరీ-సోదరులు. ఇక్కడ రాజా-రాణి ఎవ్వరూ లేరు. ఈ బ్రాహ్మణ కులము, ఈ చిన్న సంగమ యుగములో మాత్రమే ఉంటుంది. ఇప్పుడు రాజ్యము పాండవులకూ లేదు, కౌరవులకూ

లేదు. మంచిది.

**మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.**

**ధారణ కొరకు ముఖ్య సారము :-**

1. 21 జన్మల శ్రేష్ఠ పదవికి అధికారులుగా అయ్యేందుకు ఆసురీ మతాలన్నీ వదిలి ఒక్క ఈశ్వరీయ మతమునే అనుసరించాలి. సంపూర్ణ నిర్వికారులుగా అవ్వాలి.
2. ఈ పాత శరీరంలో ఉంటూ తండ్రి ఇచ్చే శిక్షణలను ధారణ చేసి దేవతలుగా అవ్వాలి. ఇది చాలా విలువైన జీవితం, ఇందులో విలువైనవారిగా తయారవ్వాలి.

## వరదానము :- "సర్వ సంబంధాల సహాయోగాన్ని అనుభవం చేయడం ద్వారా నిరంతర యోగులుగా, సహజ యోగులుగా అవ్వండి."

ప్రతి సమయంలో తండ్రి నుండి భిన్న-భిన్న సంబంధాల సహాయోగాన్ని తీసుకోవడం అనగా అనుభవం చేయడమే సహజయోగము. ఎటువంటి సమయంలోనైనా సంబంధాన్ని నిభాయించేందుకు బంధింపబడి ఉన్నారు. మొత్తం కల్పంలో సర్వ అనుభవాల గని ప్రాప్తి అవుతుంది. అందువలన సదా సర్వ సంబంధాల సహాయోగం తీసుకోండి, నిరంతర యోగులుగా, సహజ యోగులుగా అవ్వండి. ఎందుకంటే ఎవరైతే సర్వ సంబంధాల అనుభూతి లేక ప్రాప్తులలో మగ్నమై ఉంటారో వారు పాత ప్రపంచ వాతావరణం నుండి సహజంగా అతీతమైపోతారు.

## స్లోగన్ :- " సర్వ శక్తులతో సంపన్నంగా ఉండుటే బ్రాహ్మణ స్వరూపం యొక్క విశేషత. "